



అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 299 | మంగళవారం 26 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# ఖరీఫ్ రుణ లక్ష్యం రూ.1,80,540 కోట్లు



- జూన్ నాటికి ఇచ్చిన బ్యాంకులు ఇచ్చిన రుణం రూ.94,666 కోట్లు
- బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబుకు చెప్పిన బ్యాంకర్లు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఖరీఫ్ సీజన్‌లో రూ.1,80,540 కోట్ల రుణ లక్ష్యానికిగానూ జూన్ నాటికి రూ.94,666 కోట్ల మేర రుణాలను ఇచ్చినట్లు సీఎం చంద్రబాబుకు బ్యాంకర్లు వెల్లడించాయి. మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ.985 కోట్ల రుణాల్ని మంజూరు చేసిన బ్యాంకులు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.49,831 కోట్ల రుణం మంజూరు. విద్యారంగానికి రూ.252 కోట్లు, హౌసింగ్ కు రూ.1,146 కోట్ల రుణాలు మంజూరు చేసిన బ్యాంకులు. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ.125 కోట్ల మేర రుణ మంజూరు చేసిన బ్యాంకర్లు. స్వయం సహాయ సంఘాలకు రూ.5,937 కోట్ల రుణాన్ని ఇచ్చిన బ్యాంకర్లు. ముద్రా రుణాల కింద రూ.3189 కోట్లు మంజూరు చేసిన బ్యాంకులు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో - మిగతా3లో

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

రాష్ట్ర సచివాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 26):**

వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి గణపతిని పూజిద్దాం%ఠొ% పర్యావరణాన్ని కాపాడుదాం%ఠొ% పర్యావరణ భద్రత%ఠొ%మనందరి బాధ్యత అంటూ రాష్ట్ర సచివాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ తరపున వారి పేషీ అధికారులు, సిబ్బంది మట్టితో తయారు చేయబడిన అంకుర గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ అంకుల గణపతి ప్రతిమలలో ఒక విశిష్టత ఉందని, గణపతి పూజ అనంతరం ఈ విగ్రహాన్ని నీటితో తడిపి నానబెడితే అందులో నుండి మొక్క వస్తుందని తద్వారా పచ్చదనం - మిగతా2లో

## వినాయక చవితి మండపాలకు ఉచిత విద్యుత్

**మండపాల ఉచిత విద్యుత్ కు రూ.25 కోట్లు కేటాయింపు : మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



**అంకుశం ప్రతినిధి విజయవాడ ఆగస్ట్ 26**

వినాయక చవితి ఉత్సవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్టు తెలిపారు. మొత్తం 15 వేల ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.25 కోట్లు కేటాయించిందని వివరించారు. ప్రజల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఒంగోలులో సోమవారం పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్.... ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా నేడు బాధ్యతలు స్వీకరించిన జనసేన నేత షేక్ రియాజ్ తో సమావేశమై అభినందించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనపై - మిగతా2లో



## సెప్టెంబర్ 6న అనంతకు సీఎం చంద్రబాబు

**రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కోసం స్థల పరిశీలన చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**అనంతపురం, ఆగస్టు 26 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సెప్టెంబర్ 6వ తేదీన అనంతపురం జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్థల పరిశీలన చేశారు. మంగళవారం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా రాప్తాడు మండలంలోని గంగులకుంట గ్రామం వద్ద మరియు రాప్తాడులో ఆటోనగర్ వద్ద ఉన్న స్థలాలను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.



# బార్ అండ్ రెస్టారెంట్లకు టెండర్ల గడువు పొడిగింపు



- టెండర్ల డెడ్‌లైన్‌ను ఈ నెల 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగిస్తున్నట్టు ప్రకటన
- ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాల పై మద్యం వ్యాపారులు ఆసక్తిగా లేరు
- దీంతో టెండర్ల గడువు సమీపిస్తున్నా వారి నుంచి ఆసక్తి కనిపించటం లేదు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బార్ అండ్ రెస్టారెంట్లకు టెండర్ల గడువును పొడిగింది. టెండర్ల డెడ్‌లైన్‌ను ఈ నెల 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగిస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపింది ప్రభుత్వం రాష్ట్రంలోని 840 బార్లకు కొత్త పాలసీని రూపొందించింది. ఈ పాలసీ మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాల పై మద్యం వ్యాపారులు ఆసక్తిగా లేరు. దీంతో టెండర్ల గడువు సమీపిస్తున్నా వారి నుంచి ఆసక్తి కనిపించటం లేదు నిజానికి మంగళవారం సాయంత్రంతో దరఖాస్తు గడువు ముగిసింది. అయితే ఇప్పటివరకు 43 బార్లకు మాత్రమే 4 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు వచ్చిన మొత్తం 437 దరఖాస్తుల్లో 43 షాపులకు 4 చొప్పున 132 దరఖాస్తులు వచ్చాయి. మిగతా వాటికోసం కేవలం సింగిల్, డబుల్ అప్లికేషన్లు మాత్రమే రావడంతో ఎక్సైజ్ అధికారులు ఖంగుతిన్నారు బార్ అండ్ రెస్టారెంట్ పాలసీలోనే లోపాలు ఉన్నాయని, దరఖాస్తులు చేయకూడదని వ్యాపారులు నిర్ణయించుకున్నారు. - మిగతా3లో

# అదే కోటా... అదే తీర్మానం?



- మళ్లీ గవర్నర్ కోటాలోనే కోదండరాంకు ఎమ్మెల్సీ హోదా
- ఈ నెల 29న కేబినెట్ భేటీలోనా లేక
- సెప్టెంబర్ 17 తర్వాతి కేబినెట్‌లోనా?
- ఓయూ వేదికగా సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో కోదండరాంకు ఎమ్మెల్సీ పదవిపై చర్చ

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

'మరో 15 రోజుల్లో కోదండరాంను ఎమ్మెల్సీని చేస్తా. ఎవరు ఆపుతారో చూస్తా'అంటూ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. కోదండరాంతోపాటు కాంగ్రెస్ నేత ఆమేర్ అలీఖాన్‌ల శాసనమండలి సభ్యత్వాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సీఎం చెప్పినట్లు మళ్లీ కోదండరాంను ఎలా ఎమ్మెల్సీ చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. అయితే మళ్లీ గవర్నర్ కోటాలో, రాష్ట్ర మంత్రివర్గ తీర్మానంతోనే ఆయన్ను మరోసారి ఎమ్మెల్సీ చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారని.. అందుకే ఆయనకు పదవిపై ఘంటాపథంగా మాట్లాడారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన - మిగతా3లో

# రాయలసీమలో వజ్రాల వేట

**కర్నూలు :** రాయలసీమ ప్రాంతంలో కురిసిన వర్షాలు కర్నూలు, అనంతపురం జిల్లాల ప్రజల అదృష్టాన్ని పరీక్షించే సమయంగా మారాయి! ఖరీఫ్ సాగుతో పాటు ఇక్కడ వజ్రాల వేట కూడా జోరుగా సాగుతోంది. జొన్నగిరి, తుగ్గలి, పెరవలి మండలాల్లో వజ్రాలు దొరుకుతాయనే ప్రచారం ఎప్పటినుంచో ఉంది. ఈ వర్షాలకు భూమి తడిసి, విలువైన రాళ్లు పైకి తేలుతాయన్న మాటలతో.. స్థానికులు, వ్యాపారులు, ఇతర ప్రాంతాల నుంచి వజ్రాల వేటకు వస్తున్నారు."ఒక్క రాయి దొరికినా మీ అదృష్టమే మారిపోతుంది" అని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వ్యాపారవేత్త భరత్ పలోద్ అన్నారు. సాధారణ రైతులు కూడా కోటీశ్వరులైన కథలు ఈ ప్రాంతంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చాయని ఆయన తెలిపారు. పలోద్ స్వయంగా 2018లో తొలి వజ్రాన్ని కనుగొన్నారు. ఈ ఏడాది మరొక వజ్రాన్ని రూ. 8 లక్షలకు అమ్ముకున్నానని చెప్పారు.సామాజిక కార్యకర్త దీపికా దుసకంటి గతంలో రూ. 5 లక్షల విలువైన వజ్రాన్ని అమ్మి, ఆ డబ్బుతో పేద పిల్లల చదువుకు సాయం చేసినట్లు గుర్తు చేసుకున్నారు."ఈసారి రూ. 10 లక్షల విలువైన వజ్రం దొరికింది. దీన్ని కూడా విద్యార్థుల కోసమే ఉపయోగిస్తాను," అని ఆమె తెలిపారు.వజ్రాలు దొరుకుతున్న వీడియోలు చూసి జొన్నలగిరికి వచ్చానని చిత్తూరుకు చెందిన రైతు గోదావరమ్మ చెప్పారు. "నేను ఆలస్యంగా వచ్చినా, వెతుకులాట కొనసాగిస్తాను. ఒక్కటి దొరికినా మా కుటుంబానికి సాయం అవుతుంది," అని ఆమె అన్నారు.కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ.. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వజ్రాల గురించి అనేక కథలు ఉన్నాయన్నారు. "ప్రజలు పని కోసం వలస వెళ్లి, వర్షాకాలంలో తిరిగి వచ్చి వజ్రాల వేటలో పాల్గొంటారు. ఇంత పెద్ద మొత్తంలో వజ్రాల వేట సాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నేరాలు నమోదు కాలేదు," అని ఆయన తెలిపారు. భూమిని తమదని చెప్పుకుని బయటివారిని అడ్డుకున్న సందర్భాలు ఉన్నప్పటికీ, పెద్దగా గొడవలు లేదా నేరాలకు సంబంధించిన సంఘటనలు జరగలేదని ప్రవీణ్ పేర్కొన్నారు.ఈ సీజన్‌లో చాలా విలువైన వజ్రాలు దొరికినట్లు వార్తలు రావడంతో మరింత ఉత్సాహం పెరిగింది. పెరవలి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే కూలీకి దొరికిన వజ్రాన్ని స్థానిక వ్యాపారికి రూ. 15 లక్షలకు అమ్ముకున్నాడని సమాచారం. అనంతపురం జిల్లాలో 40 ఎకరాలకు పైగా భూమి ఉన్న పీ బజరంగలాల్, తన భూమిలో వజ్రాల వేటకు అభ్యంతరం లేదని చెప్పారు.





చాలామందికి ఇక్కడ వజ్రాలు దొరికాయని, వారికి తాగునీరు, ఆహారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. "ఈ వజ్రాలు ఇతరుల జీవితాల్లో సంతోషం తెస్తే, నేను పూర్తిగా మద్దతు ఇస్తాను," అని ఆయన అన్నారు.కర్నూలు జిల్లా మద్దికేర మండలానికి చెందిన శ్రీనివాసులు అనే రైతుకు రూ. 2 కోట్లు విలువ చేసే అరుదైన వజ్రం దొరికినట్లు, అది సిండికేట్‌కు చెందిన వ్యాపారులకు అమ్ముకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ ఏడాది దొరికిన వజ్రాల్లో ఇదే అత్యంత విలువైనదని అధికారులు తెలిపారు. తుగ్గలి మండలం చింతలకొండ గ్రామంలో ప్రసన్న అనే మహిళ తన పొలంలో దున్నుతుండగా మెరిసే రాయి దొరికింది. దానిని స్థానిక వ్యాపారికి రూ. 13.5 లక్షలకు అమ్మింది. ఈ విషయం ఆమె కుటుంబానికే కాకుండా గ్రామంలోని అందరికీ ఆనందాన్ని ఇచ్చిందని గ్రామస్తులు తెలిపారు.జొన్నగిరి, పాగిదిరాయి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లి వంటి ప్రాంతాల్లో వజ్రాల వేట వర్షాకాలంలో ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాల కారణంగా భూమిలోపల ఉన్న రాళ్లు బయటపడతాయని అంటూ ఉంటారు. అయితే చాలామంది ఖాళీ చేతులతోనే తిరిగి వెళ్తారు. అయినా అప్పుడప్పుడు దొరికే వజ్రాలు వేలాది మందికి స్ఫూర్తిని ఇస్తుంటాయి.కొన్ని సిండికేట్‌లు వజ్రం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేసి, తక్కువ ధరకు కొనేందుకు ప్రయత్నిస్తాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిని ఎదుర్కోవడానికి కొంతమంది స్థానికులు ఆన్‌లైన్ వేలం లేదా సోషల్ మీడియాలో తమ వజ్రాలను యాడ్స్? రూపంలో పెట్టి మెరుగైన ధరలను పొందుతున్నారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వం ఎలాంటి నిబంధనలను రూపొందించలేదు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉన్నప్పుడు వజ్రాలకు ఎందుకు ఉండకూడదని పలువురు వంటి రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ వజ్రాల వేట శతాబ్దాల చరిత్రను కలిగి ఉంది. విజయనగర రాజుల ఖజానాలోకి రాయలసీమలో దొరికిన వజ్రాలు వెళ్లాయని జానపద కథలు చెబుతున్నాయి. ఈ వజ్రాల వేట కేవలం డబ్బు సంపాదించడం మాత్రమే కాకుండా, ఈ ప్రాంత ప్రజల జీవన శైలిలో ఒక భాగం అయింది. వలస వెళ్లిన కుటుంబాలు.. వర్షం పడగానే తిరిగి వచ్చి అదృష్టాన్ని పరీక్షించుకుంటాయి. అధికారులు దీనిని ఒక రకమైన "వజ్రాల వ్యవసాయం" అని పిలుస్తున్నారు. కఠినమైన భూభాగంలో, అదృష్టం, విశ్వాసం, పట్టుదలపై ఆధారపడిన ఈ వజ్రాల వేట, ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన సాంప్రదాయంగా కొనసాగుతోంది.

# పీ4 కిందకు 13 లక్షల కుటుంబాలు

**విజయవాడ :** ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు."నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అనుకున్నదే చేస్తారు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కు తగ్గరు. తనకు అనుకూలమైన మీడియా వ్యతిరేకించినా తాను మాత్రం అనుకున్న దారిలోనే ముందుకు వెళతారు. అందులో పీ4 పథకం పై ఆయన ముందుకు వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. ఎవరేమనుకున్నా.. ఎవరేం చెప్పినా తన ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. పేదరిక నిర్మూలన అంటే మొత్తం పేదరికం రూపుమాపడం కాదని, కనీసం వాళ్లు తమ కుటుంబాన్ని పోషించుకునే స్థోమతను కల్పించడమే తన ఉద్దేశ్యమని చెప్పకనే చెప్పుకొచ్చారు. ఇందుకోసం వెనక్కు తగ్గబోమని, పేదవాళ్ల కోసం మనసున్న వాళ్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పదే పదే పిలుపు నిస్తున్నారు. గత ఉగాదికి పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అయితే అప్పటి నుంచి పేదల కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులను కూడా ఎంపిక చేసుకుంటూ వెళుతున్నారు. తాను నియోజకవర్గాలను పర్యటించినప్పుడు కనీసం రెండు, మూడు బంగారు కుటుంబాలను గుర్తించే పనిగా పెట్టుకున్నారు చంద్రబాబు నాయుడు. ఇప్పటికే ఈ పథకం కింద దాదాపు పదమూడు లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. అలాగే మార్గదర్శకులుగా ఉండేందుకు దాదాపు 1.40 లక్షల మంది ముందుకు రావడం కూడా పథకం విజయవంతమవుతుందన్న నమ్మకంతో ఉన్నారు. వీరిలో ప్రవాసాంధ్రులతో పాటు పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. సంపద సృష్టించడమంటే పేదల ఇళ్లల్లో వెలుగు నింపడమేనని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పథకం వల్ల కొన్ని కుటుంబాలయినా కూడు, గుడ్డ, నివాసానికి ఇబ్బంది లేకుండా ఉండగలిగితే సగం విజయం సాధించినట్లేనని నమ్ముతున్నారు. ఎంతమందికి అవకాశాలు కల్పించామన్నది కాకుండా వారు జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. దీనివల్ల పేదల కుటుంబాల్లో తొలుత మానసికంగా ధైర్యంవస్తుందని, తర్వాత వారు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవడమే కాకుండా పది మందికి ఉపయోగపడేలా తయారవుతారన్నది చంద్రబాబు ఆలోచన. ఈ మేరకు తన సొంత మీడియాలో విమర్శలు వచ్చినా లెక్క చేయడం లేదు. పీ4 పథకం ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని ఆయన బలంగా విశ్విస్తున్నారు. మరి ఈ పథకం సక్సెస్ అయితే మాత్రం చంద్రబాబు నాలుగో పర్యాయంలో నూతన పథకంతో జనంలోకి వెళ్లినట్లే అనుకోవాల్సి ఉంటుంది. ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం" అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

**పీ4 అంటే??**

రాష్ట్రంలోని పేద కుటుంబాలను గుర్తించి సాధికారతను కల్పించటమే పీ-4 ప్రోగ్రాం ఉద్దేశ్యం. సంపద అధికంగా ఉన్న ఫ్యామిలీలను మార్గదర్శులుగా ఉంటారు. వీరు అట్టడుగున ఉన్న ఫ్యామిలీలకు సపోర్టుగా నిలబడే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా గ్రామా, వార్డుల్లో నిర్వహించే సర్వే, గ్రామసభల ఆధారంగా ఎంపిక చేస్తున్నారు.

# యూరియా సరఫరాపై విజిలెన్స్ నిఘా

**విజయవాడ :** ఏపీలో పలుచోట్ల యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదే విషయంపై రాష్ట్ర వ్యవసాయశాఖ ఫోకస్ పెట్టింది. యూరియా కొరత రానివ్వకుండా చర్యలు చేపట్టామని వెల్లడించింది. విజిలెన్స్ నిఘా ఏర్పాటు చేశామని? జిల్లాల వారీ మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లో యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇరు ప్రభుత్వాలు కూడా యూరియా సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. యూరియా కొరత లేకుండా తక్షణమే సరఫరా చేయాలని కోరుతున్నాయి.యూరియా సరఫరా విషయంలో రైతులెవరూ ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ తెలిపింది. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని పేర్కొంది. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.

క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టింది.

2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది.

గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల




ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగింది. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగింది. యూరియా, ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ తాజాగా వెల్లడించింది. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని? దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

-మొదటిపేజీ తరువాయి

ఫరిడవిల్లుతుంది అంటున్నారు. అదే విధంగా రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ఆద్వర్యంలో రాష్ట్ర సచివాలయ ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ తద్వారా ప్లాస్టర్ ఆప్ పారిస్, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలనే లక్ష్యంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. రాష్ట్ర కాలుష్య నివారణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్. అధికారి ఎం.సుధాకర్, కాలుష్య నివారణ మండలి ప్రర్యావరణ ఇంజనీరు మెహ్మద్ నజీనా బీగం తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ మానవ సమాజ భద్రత బాధ్యత ఫౌండేషన్ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాలకు ఉచిత విద్యుత్

-మొదటిపేజీ తరువాయి

మంత్రి రవి కుమార్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, అరకొర సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్యపెట్టాలని మాత్రమే ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో సంపద సృష్టి పూర్తిగా సున్నా కాగా, కూటమి ప్రభుత్వం మాత్రం సంపద సృష్టించి తద్వారా సంక్షేమాన్ని అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు.అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చూపిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం వాస్తవానికి దగ్గరగా, ఆచరణ సాధ్యమైన హామీలను మాత్రమే ప్రజలకు ఇచ్చి వాటిని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. పింఛన్ల విషయంలోనూ కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన చర్యలు చేపట్టిందని మంత్రి గొట్టిపాటి రవి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఇటీవల 1.10 లక్షల మందికి కొత్తగా స్పౌజ్ పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అయితే కొందరు అర్హత లేని వారికి కూడా పింఛన్లు అందుతున్నాయన్న ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అయితే దానిని వక్రీకరించి వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆరోపించారు. "అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ సంకల్పం" అని మంత్రి రవి కుమార్ స్పష్టం చేశారు.

## ఖరీఫ్ రుణ లక్ష్యం రూ.1,80,540 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

బ్యాంకింగ్ సేవలపై సమీక్ష. వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చ. ఎస్ఎల్ బీసీ సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలి. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఇండికేటర్లు కూడా రోటీన్ గా మారుతున్నాయి. ఖరీఫ్ లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయింది. ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్ పుట్ ఇవ్వాల్సి ఉంది. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉంది. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చింది. నెక్ట్స్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయి. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరు, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి నేను ఆలోచన చేస్తున్నాను. ఓ దశలో సంపద సృష్టి కోసం పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్లకు టెండర్ల గడువు పొడిగింపు..

-మొదటిపేజీ తరువాయి

డెడ్‌లైన్ ముగుస్తున్నా దరఖాస్తులు రాకపోవడంతో తుది గడువును ప్రభుత్వం 29 వరకు పెంచింది. అయినా సరే అప్లికేషన్లు పెట్టబోమని మద్యం వ్యాపారులు చెబుతున్నారు. పాలసీలో మార్పులు చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఆచరణ సాధ్యం కాని పాలసీని తీసుకొచ్చారని వ్యాపారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

-మొదటిపేజీ తరువాయి

'హిమగిరి(ఎఫ్34)'లను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యం ఈ నౌకల సొంతం. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. "స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# క్షేత్రస్థాయి పటిష్టతపై జనసేన దృష్టి

**విశాఖపట్టణం :** జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సిద్ధమవుతుంది. అందుకే విశాఖలో మూడు రోజులపాటు విస్తృత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నారు.ఆగస్ట్ 28వ తేదీ నుంచి 30వ తేదీవరకు మూడు రోజులు విస్తృత స్థాయి సమావేశం విశాఖ లో నిర్వాహిస్తున్నారు. ఈ మూడు రోజులు పాటు సేనతో సేనాని పేరిట జరిగే కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. 28వ తేదీన జనసేన లెజిస్టేటివ్ పార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో జనసేన ఎమ్మెల్యేల నుంచి పవన్ కల్యాణ్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు. పార్టీ క్షేత్రస్థాయిలో ఎలా ఉంది? కూటమి పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై ఎమ్మెల్యే అభిప్రాయాలను తెలుసుకుంటారు.టీడీపీ ప్రతి ఏటా నిర్వహించిన మహానాడు తరహాలో ఈ సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. అలాగే జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో అధికారులు తమ మాట వినడం లేదని ఎప్పటి నుంచో ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. తాము ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ తమ మాట వినకుండా టీడీపీ ఇన్ ఛార్జుల మాటకే విలువ ఇస్తున్నారని, నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ జనసేనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇటీవల తరచూ ఎమ్మెల్యేలు చెబుతుండటంతో 28వ తేదీన జరిగే లెజిస్టేటివ్ సమావేశంలో దీనిపై కూలంకషంగా చర్చించే అవకాశముంది. ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయో తెలుసుకుని వాటిని టీడీపీ అధినేత చంద్రబాబు ముందు ఉంచే ప్రయత్నంలో భాగంగా ఈ సమావేశాన్ని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిసింది ఈతరం నేతలను గాడిన తేవడం కష్టమేనా? పార్లమెంటు నియోజకవర్గాల వారీగా... 28వ తేదీ మధ్యాహ్నం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. ఆగస్ట్ 29వ తేదీన ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పార్లిమెంట్ నియోజక వర్గాల వారిగా పదిమంది పార్టీ నేతలతో చర్చిస్తారు. అనంతరం పర్యావరణం , మహిళా బాధ్యత పై రక్షిత మంచినీటి పథకం, ఉపాధి క్షల్పన,మీద చర్చలు ఉంటాయి. కొత్త నాయకత్వం బయటకు వచ్చేలా ప్రోత్సహించేందుకే ఈ రకమైన సమావేశాలు అని జనసేన చెబుతుంది. విపక్షం సోషల్ మీడియా వినియోగించి చేసిన దుష్ప్రచారంపై కూడా

# మరణించిన కుటుంబాలను ఆదుకునే పార్టీ టిడిపి.. పరిటాల సునీత

- ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు 15 లక్షల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే
- మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే సునీత

**అంకుశం నియోజకవర్గం ఆగస్టు 26:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే ఒక కుటుంబానికి రక్షణ కవచం లాంటిదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇటీవల వివిధ కారణాలతో ప్రమాదవశాత్తు మరణించిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత ఆర్థిక సాయం అందించారు. ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన అరుణ, అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లికి చెందిన పూజారి వంశీకృష్ణ, కనగానపల్లి మండలం దాదులూరుకు చెందిన గోనుగుంట్ల సుబ్బమ్మ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా ఉండేవారు. ఇటీవల వారు వివిధ ప్రమాదాలలో మరణించారు. వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో ఐదు లక్షల ప్రమాద బీమా వర్తించే అవకాశం ఉందని స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పార్టీ కార్యాలయానికి ఈ అంశాన్ని తెలియజేశారు. ఒక కుటుంబానికి 5 లక్షల బీమా మంజూరు అయినట్లు పార్టీ నుంచి మంజూరు పత్రాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఈ మూడు కుటుంబాల వారికి బీమాకు సంబంధించిన పత్రాలు అందజేశారు. మొత్తం 15 లక్షల రూపాయలు ఈ మూడు కుటుంబాలకు వచ్చినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. కార్యకర్తల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కేవలం 100 రూపాయలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్నవారికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఒక కార్యకర్తకు ఈ స్థాయిలో అండగా ఉండే పార్టీ దేశంలో మరెక్కడా లేదన్నారు. కార్యకర్తల గురించి ఇంతగా పరితపిస్తున్న అధినేత చంద్రబాబు, నారా లోకేష్ కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు...



# తెలుగు తమ్ముళ్లు కాలర్ ఎగరేసేలా చంద్రన్న పాలన

- ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం...
- టీడీపీ తిరుపతి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధి తిరుపతి :ఆగస్టు 26:** రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో నాయకులు తెలుగుదేశం పార్టీలోనే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారని, టీడీపీ రాజకీయ యూనివర్సిటీ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. టీడీపీ కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. టీడీపీ కార్యకర్తల పార్టీ అని స్పష్టంచేశారు. తిరుపతిలోని రేణిగుంటలో ఉన్న ఓ కన్వెన్షన్ సెంటర్ టీడీపీ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ కార్యకర్తల పార్టీ అని అన్నారు. పనిచేసిన వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందని, ఇందుకు ఇటీవల భర్తీ చేసిన నామినేటెడ్ పదవులే నిదర్శమని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన తనతో పాటు మరెందరికో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహించారన్నారు. టీడీపీ మాదిరిగా మరే పార్టీలోనూ కార్యకర్తలకు గుర్తింపు ఉండదన్నారు. కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదరిస్తున్నారన్నారు.







### కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతున్నారని మంత్రి సవిత తెలిపారు. గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు కాలర్ ఎగరేసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉండే నాయకులు చాలా మంది టీడీపీలోనే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారని, రాజకీయాలకు టీడీపీ యూనివర్సిటీ అని అన్నారు.

### సమిష్టిగా పనిచేసి స్థానిక సంస్థల్లో విజయం మనదే...

పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అక్కడి నాయకులు సమిష్టిగా పనిచేసి, జగన్ కోటను బద్ధలు కొట్టారని, వైసీపీకి డిపాజిట్లు కూడా రాలేదని మంత్రి సవిత తెలిపారు. అదే సమిష్టి స్ఫూర్తితో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పనిచేసి, విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు పాలనపై ప్రజల్లో సానుకూల దృక్పథం వ్యక్తమవుతోందని, టీడీపీ కార్యకర్తలంతా ఐక్యంగా, సమిష్టిగా పనిచేస్తే, రాష్ట్రంలో ఏ ఎన్నికల జరిగినా పులివెందుల జెడ్పీటసీ ఉప ఎన్నిక ఫలితమే పునరావృతమవుతుందన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నెలవల విజయశ్రీ, పాసిం సునీల్, కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్, తొడ చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు

- జిల్లా మంత్రులు, కలెక్టర్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు 26 :** గణనాథుని ఆరాధన సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం, సద్భావనలను పెంపొందిస్తుందని, గణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యంతో నిండాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, రాష్ట్ర వైద్య, సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్..లు సంయుక్తంగా ఆకాంక్షించారు. ఈ నెల 27న "వినాయక చవితి" పర్వదినాన్ని పురస్కరించుకుని... వారు మంగళవారం ఒక ప్రకటనలో.. జిల్లా ప్రజలకు తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేడుకల సందర్భంలో ప్రజలు సాంప్రదాయాలు, ఆచారాలు గౌరవిస్తూ పర్యావరణహిత పద్ధతిలో పూజలు నిర్వహించాలని సూచించారు. రసాయన పూతలతో చేసిన విగ్రహాలకంటే మట్టి విగ్రహాల వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందని తెలిపారు. అలాగే విగ్రహ నిమజ్జనాలు శాంతియుతంగా, పర్యావరణానికి హాని కలగకుండా నిర్వహించాలన్నారు. అలాగే, పండుగ వేడుకల్లో ప్రజలు క్రమశిక్షణ పాటించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా సఖ్యతతో జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా ఈ పండుగను నిర్వహించాలని వారు కోరారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు అని.. ఈ వినాయక చవితి పర్వదినం.. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ.. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించండి





- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..

**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 26 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కేవలంమట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపిపిసిబి) ప్రాంతీయ కార్యాలయం సమీపంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం – పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నిర్వహించిన పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు మట్టి గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని మరియు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నివారించాలని కోరారు. ఎందుకంటే అవి నీటి వనరులను కలుషితం చేస్తాయని, పర్యావరణ పరిరక్షణలో వ్యక్తుల పాత్రను కూడా వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి మట్టి గణేష్ విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడంలో ఏపిపిసిబి చొరవను అభినందించారు. ఏపిపిసిబి పర్యావరణ ఇంజనీర్ బివై.ముని ప్రసాద్ మాట్లాడుతూ రామ్ నగర్ లోని ఏపిపిసిబి ప్రాంతీయ కార్యాలయం సమీపంలో స్టాల్ ఏర్పాటు చేసిందని మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏపిపిసిబి సుమారు 3,000 మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికుమార్, ఏపిపిసిబి అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణహితంగా వినాయక చవితి జరుపుకోవాలి

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 26:** ప్రజలంతా పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని కోరుకున్నారు. వినాయకుడి ఆశీస్సులతో అనంతపురం నియోజకవర్గంలో పాటు రాష్ట్రం అభివృద్ధి వైపు పయణించాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలన్నారు. అందరికీ సంతోషాన్ని కలిగించే వినాయక చవితి పండుగ... పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు, అలాగే నిమజ్జనం సమయంలో నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులు కూడా పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు దాడి.





**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 26:** పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఎరువుల దుకాణాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు శ్రీనివాసులు, ఎస్సై గోపాలుడు, డి సి టి ఓ సురేష్ కుమార్, ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తాప కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. మండలం కేంద్రంలోని బాలాజీ ఫర్టిలైజర్స్, సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ నందు తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనంతరం అధికారులు ఈపాస్ నిలువలు, స్టాకు రిజిస్టర్ ,భౌతిక నిల్వలను పరిశీలించడం జరిగింది. నిల్వలలో వ్యత్యాసం వల్ల రూ .1,06,300 విలువగల 3.95 టన్నుల ఎరువుల విక్రయాలు నిలుపుదల చేయడం జరిగింది అని తెలిపారు. గొట్లూరు,పోతుకుంట గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఎరువుల నిలువలు తనిఖీ చేయడం జరిగిందని, రైతులకు సేవ చేయుటలో ప్రత్యేక శ్రద్ధను ఘనపరచాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో కానిస్టేబులు రాజశేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు





**అంకుశం న్యూస్ కడప ఆగస్ట్ 26:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు మంగళవారం ఉదయం మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా స్వామివారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చతుష్టార్చన, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, పవిత్ర వితరణతో పవిత్రోత్సవాలు ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం జరుగనుంది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీటీడీకి స్కానర్ విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్ట్ 26:** తిరుపతి రీజనల్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు టిటిడికి రూ.61.72 లక్షల విలువ గల స్మిత్ డిటెక్షన్ హై స్కాన్ విరాళంగా అందించారు.తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో కార్యాలయంలో మంగళవారం ఐఓబి డైరెక్టర్ చంద్రారెడ్డి, రీజనల్ మేనేజర్ సంజయ్ కుమార్ ఝూ రూ. 61.72 లక్షల మంజూరు కాపీని టీటీడీ ఈవో జె.శ్యామలరావుకు అందించారు. తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలో గల ఉగ్రహణం నుండి లడ్డూ ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీలో వినియోగించే ముడి సరుకులను శ్రీవారి పోటుకు పంపించే ముందు తనిఖీ చేసేందుకు ఈ స్కానర్ ను వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఐఓబి మేనేజర్ మహేష్ బాబు, మార్కెటింగ్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లోని.... న్యూట్రిషన్ ఫుడ్ తో సంపూర్ణ ఆరోగ్యం

- సూపర్ వైజార్ మంజుల



**గోరంట్ల అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 26:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన (సాక్ష్యం ) న్యూట్రిషన్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భవతులకు బాలింతులకు ఆర్గానిక్ కూరగాయలు ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడీఎస్ సూపర్ వైజార్ మంజుల తెలిపారు, గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారిపల్లి బిసి కాలనీ అంగన్వాడీ కేంద్రన్ని ( సాక్ష్యం ) న్యూట్రిషన్ అంగన్వాడీ కేంద్రంగా ఐసిడిఎస్ జిల్లా ఉన్నత అధికారులు మార్చడం జరిగిందని సూపర్ మంజుల విజయమ్మ తెలిపారు, అందులో భాగంగా అంగన్వాడీ వాడి చుట్టూ పరిశుభ్రత కోసం పిచ్చి మొక్కలు తొలగించి హద్దులు ఏర్పాటు కోసం సర్వేర్ తాతయ్య ద్వారా అంగన్వాడీ వాడి చుట్టురా మంగళవారం కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేశారు,

# విజయవాడ ఒక చైతన్యం కలిగిన నగరం





- ఎంపీ కేశినేని శివనాథ్
- 7,730 మట్టి వినాయకుల విగ్రహాలు తయారీ ..వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో నమోదు
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పత్రాన్ని అందజేసిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులు

**అంకుశం ప్రతినిధివిజయవాడ : ఆగస్టు 26:** విజయవాడ నగరం ఒక వైబ్రేంట్ ఉన్న సిటీ.. నగర ప్రజలకు అవగాహన చాలా ఎక్కువ. జిల్లా అధికారుల కృషి, నగర ప్రజల సహకారం తోనే విజయవాడ కి 7 స్టార్ రేటింగ్ రావటం జరిగిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా 'పర్యావరణ హిత గణేష్ చతుర్థి జరుపుకుందాం పర్యావరణాన్ని కాపాడుదాం' అనే నినాదంతో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం లో మంగళవారం ఎకో ఫ్రెండ్లి గణేశా కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ఙ్ఞాన్ చంద్, జాయింట్ కలెక్టర్ ఇలకియా, టి. డి. పి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ లతో పాటు ఇతర అధికారులు మట్టి వినాయకులను తయారు చేశారు.

ఈ కార్యక్రమంలో 7,730 ఏకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలు తయారు చేయటంతో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం సంపాదించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్-లండన్) భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలుపుతూ రికార్డు సాధించినందుకు కలెక్టర్ లక్ష్మీశా ,జిల్లా ఇంచార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ఙ్ఞాన్ చంద్ లకు సర్టిఫికెట్‌ను, పతకాన్నిఅందజేశారు .ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జిల్లా అధికారులతో పాటు ఇన్చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ప్రజా పత్రినిధులందరితో కలిసి విజయవాడ నగరాన్ని ముందు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిపి రాజశేఖర్



బాబు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి నగర ప్రజలకు సిసి కెమెరాల ఉపయోగం పట్ల అవగాహన పెంచారు. ప్రజలకు ఉపయోగకరంగా వుండే ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లాలో జరగటం చాలా ఆనందంగా వుందన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా అధికారుల సహకారంతో విజయవాడలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మరో గిన్నిస్ రికార్డ్ క్రియేట్ చేసేందుకు కలెక్టర్ లక్ష్మీశా తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో గొట్లూరు రాంనగర్ స్టార్స్ రామాపురం జట్లు గెలుపు

- అటల్ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ సీజన్-2

**అంకుశం న్యూస్ ధర్మవరం, ఆగస్టు 26:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో జరుగుతున్న అటల్ బిహారి వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 మంగళవారం ఏడవ రోజు పోటీలు ఉత్కంఠభరితంగా, రసవత్తరంగా కొనసాగాయి. మంగళవారం నిర్వహించిన మూడు పోటీలలో ఆరు జట్లు తలపడి ప్రేక్షకులను అలరించాయి. మైదానమంతా ఆటగాళ్ల పోరాట పటిమ, ప్రేక్షకుల హర్షధ్వానాలు, ఉత్సాహభరిత వాతావరణంతో క్రీడా సంబరాన్ని తలపించింది. మంగళవారం తొలి మ్యాచ్‌లో గొట్లూరు మరియు జీ.కే.పీ - లెవెన్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన గొట్లూరు జట్టు ధాటిగా ఆడి మంచి స్కోరు సాధించింది. అనంతరం బౌలర్లు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రత్యర్థి జట్టు రన్స్‌ను నియంత్రించడంతో, 28 పరుగుల తేడాతో గొట్లూరు జట్టు ఘన విజయం సాధించింది. మ్యాచ్ మొత్తంలో సమన్వయంతో ఆడిన గొట్లూరు ఆటగాళ్లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. రెండవ మ్యాచ్‌లో రాంనగర్ స్టార్స్ మరియు బడన్నపల్లి వారియర్స్ జట్లు పరస్పరం తలపడ్డాయి. మ్యాచ్ ప్రారంభం నుంచే రెండు జట్ల ఆటగాళ్లు ఆసక్తికరమైన పోటీని అందించగా, చివరి ఓవర్ల వరకు ఉత్కంఠ కొనసాగింది. అయితే, కీలక సమయాల్లో రాంనగర్ స్టార్స్ జట్టు ఆటగాళ్లు ప్రతిభ చూపడంతో 16 పరుగుల తేడాతో విజయం తమ సొంతం చేసుకున్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో రాంనగర్





ఆటగాళ్ల సమన్వయం వారికి విజయాన్ని అందించింది. మూడవ మ్యాచ్‌లో రామాపురం - లెవెన్స్ మరియు ఎస్.వి బాబు యూత్ జట్లు తలపడ్డాయి. ఈ పోరులో రామాపురం జట్టు అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్రత్యర్థి జట్టుపై ఆధిపత్యం సాధించింది. బ్యాట్స్‌మెన్ భారీ స్కోరు కట్టిపడేసి, బౌలర్లు ఖచ్చితమైన లైన్, లెంగ్త్‌తో ప్రత్యర్థులను కట్టడి చేశారు. ఫలితంగా, 98 పరుగుల భారీ తేడాతో రామాపురం - లెవెన్స్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ రామాపురం జట్టు అభిమానులకు మరపురాని క్షణాలను అందించింది. రోజంతా జరిగిన ఈ మూడు పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులతో సత్కరించారు. మొదటి మ్యాచ్‌లో గొట్లూరుకు చెందిన చందు, రెండవ మ్యాచ్‌లో రాంనగర్ స్టార్స్‌కు చెందిన బాలు, మూడవ మ్యాచ్‌లో రామాపురం లెవెన్స్‌కు చెందిన కాటమయ్య తమ అద్భుత ప్రదర్శనతో ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. ఈ అవార్డులను బీజేపీ నాయకులు ఆటగాళ్లకు జ్ఞాపికల రూపంలో అందజేశారు. ఈ ఏడవ రోజు పోటీలు ముగియగానే టోర్నమెంట్ మరింత ఉత్కంఠభరిత దశలోకి ప్రవేశించింది. జట్లు ఫైనల్స్ వైపు దూసుకెళ్తున్న క్రమంలో ప్రతి మ్యాచ్ క్రీడాభిమానులకు మరపురాని అనుభూతిని అందిస్తోంది. ఆటగాళ్ల ప్రతిభ, సమన్వయం, క్రీడాస్ఫూర్తి మైదానాన్ని క్రీడా పండుగ వాతావరణంగా మార్చేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, కోచ్ పృధ్వి, కోచ్ రాజశేఖర్, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, మైనార్టీ నాయకులు నబి రసూల్, దర్శనమల ధనుంజయ, చింతా బాలకృష్ణ, చంద్ర మహేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నాలు తొలగాలి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.

- ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిద్దాం..
- రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 26 :** రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు రాష్ట్ర, జిల్లా ప్రజలకు "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ ఆగస్టు 27న వచ్చిందని, ఈ రోజున వినాయకుడిని ఘనంగా పూజించడం, ఊరేగించడం, నిమజ్జనం చేయడం చేస్తుంటారన్నారు. గణేష్ నవరాత్రులు అంటే 9 రోజులు వినాయకుడిని పూజించి 10వ రోజు నిమజ్జనం చేస్తారన్నారు.వినాయకుడిని భక్తితో పూజిస్తే తలపెట్టిన ఏ కార్యంలో అయినా ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా విజయం సాధిస్తారని నమ్మకం అని, అందుకే వినాయక చవితి పండుగ రోజు విఘ్నహర్త అయిన వినాయకుడి పూజ ఘనంగా చేస్తారన్నారు. ప్రతి ఏడాది భాద్రపద మాసంలో వినాయక చవితి పండుగను నిర్వహించుకుంటున్నామన్నారు.గణనాథుని ఆరాధన సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం, సద్భావనలను పెంపొందిస్తుందని, గణపతి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యంతో నిండాలని కోరుకున్నారు.లిప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిద్దామని, పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో భాగమవుదామన్నారు. రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గిద్దామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు.- లిఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతాఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని ఈ సందర్భంగా అభిలషించారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ.. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.



## సీఎం రిలీఫ్ ఆర్థిక సహాయ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి :26:** ప్రభుత్వం మంజూరువేసిన ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి ఉపయోగపడే విధంగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన అంజినమ్మ ,వెంకటశివారెడ్డి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1,31,752 ల ఆర్థిక సహాయాన్ని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తూ ఆ కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 150 మందికి పైగా సుమారు రూ.2 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పేదలకు అందజేసినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు సూచించారు.

## మంత్రివర్యులు డాక్టర్ డోలబాల వీరాంజనేయ స్వామికి ఘన స్వాగతం..



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 26:** రాష్ట్ర సామాజిక సంక్షేమ, వికలాంగుల మరియు సీనియర్ పౌర సంక్షేమ, సచివాలయం శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి గారు ఒకరోజు పర్యటన నిమిత్తం అనంతపురం జిల్లాకు విచ్చేశారు. మంగళవారం ఉదయం అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి గారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



జిల్లా ఎస్పీ పి.జగదీష్

విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్ష

వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 26:** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ఎస్పీ పి.జగదీష్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని.. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా... ఆనందంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలకు, అపశృతులకు తావులేకుండా మరియు ప్రజలకు అసౌకర్యం కల్గకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ సూచించారు.

## ఆగస్టు 29న శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 75వ వర్ధంతి

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 26:** శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 75వ వర్ధంతి ఆగస్టు 29వ తేదీ తిరుపతిలోని శ్వేత భవనం ప్రాంగణంలో జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్వేత భవనం ఎదుట గల ఆయన విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం అన్నమాచార్య కళామందిరంలో శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్మరణ సభ నిర్వహిస్తారు. మరుగున పడిన అన్నమయ్య సాహిత్యాన్ని శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి వెలుగులోకి తెచ్చారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్



**అంకుశం న్యూస్ నంద్యాల ఆగస్ట్ 26:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా స్థానిక సూరజ్ గ్రాండ్ హెూటల్ దగ్గర నంద్యాల స్మార్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ హెూటల్ నిర్వాహకులు గంగిశెట్టి దీపక్ కుమార్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషం గా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయిన్నారు. కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకొనడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. అనంతరం నంద్యాల స్మార్ట్ సిటీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల స్మార్ట్ సిటీ సభ్యులు షాహిన్ , బంటి మరియు కౌన్సిలర్లు కండే శ్యాంసుందర్ లాల్ , తదితరులు పాల్గొన్నారు